RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం


మా అక్షరమే - మీ అయుధంగా...


చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 277 పేజీలు - 08 శనివారం 30 ఆగస్టు 2025

## ఇద్దరు సుప్రీంకోర్టు జడ్జిల ప్రమాణం





**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 29:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీ శుక్రవారం ప్రమాణం చేశారు. వీరిద్దరి చేత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టుకు మంజూరైన 34 న్యాయమూర్తి పదవులు వీరిద్దరి రాకతో పూర్తిగా భర్తీ అయ్యా యి. సీజేఐతో కలిపి ప్రస్తుతం 34 మంది జడ్జిలు ఉన్నారు.



## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

**- జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు మిగతాది 2లో...

## జిఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది

**జిఎస్టీ నష్టాలకు కేంద్రమే**

**ప్రత్యామ్నాయం చూడాలి**

**తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి డిమాండ్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి.. పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం మిగతా2లో...

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం




**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**


**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 29:** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...




## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**






## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే : టోక్యోలో మోదీ

2లో.

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**

**ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 29:** హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు మిగతా2లో...






## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 29:** స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా.. మిగతా2లో...

## ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా




## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

**అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్**

**విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 29:** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చున్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...

## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

**తొలి అక్షరం/టోక్యో, ఆగస్టు 29:** భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవల ం వ్యూహా త్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేప ట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్య మివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగు దొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధా న్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు.

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)



ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రు లు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపా దనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 29:** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శు క్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**(మొదటి పేజి తరువాయి)**

విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**

**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 29:**



జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వా హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముంద స్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు,



అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలి జెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## ఆగని వానలు

**తొలి అక్షరం/హైదరాబాద్, 29:** తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో మీరు అత్యంత చురుకైన నాయకులలో ఒకరు. నిజాం కళాశాల పూర్వ విద్యార్థిగా, మీరు ఎక్స్ వేదికగా మా సమస్యలను ముందుగానే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము అని సుమన అనే విద్యార్థిని ట్వీట్ చేశారు. ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎలాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.

# RGVM మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా వీసారపు శ్రీపాల్ రెడ్డి




తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 29: రాహుల్ గాంధీ విచార్ మంచ్ RGVM... ఈ సంస్థ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ.. ఇది కాంగ్రెస్ పార్టీ విధానాలను, గాంధీ ఐడియాలజీని మరియు రాహుల్ గాంధీ ఆలోచనని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన సంస్థ. దీనికి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మరిపెడ వాసి వీసారపు శ్రీపాల్ రెడ్డి ఎన్నికయ్యారు సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీమతి జితేశ్వరి ఆనంద్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి చిగురు శకుంతల ద్వారా నియామక పత్రాన్ని పంపించారు. ఈ పత్రాన్ని గౌరవనీయులు ప్రభుత్వ విప్ మరియు డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందిస్తూ సంస్థ యొక్క అన్ని మండలాల కమిటీలను వేసుకొని గాంధీ ఐడియాలజీని కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి , మండల అధ్యక్షులు పెల్లి రఘువీర్ రెడ్డి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు , మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ అల్వాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడం హర్షనీయం: మండల విద్యాధికారి రామ్మోహన్ రావు



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు29: గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసి వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడం హర్షనీయమని నర్సింహులపేట మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు.శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జయపురం గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు నెలకుర్తి వీరారెడ్డిని ఘనంగా సత్కరించారు.జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారిణి మందుల శృతిని యూత్ అధ్యక్షుడు బండి రమేష్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో నైపుణ్యమున్న ఆటగాడని,హాకీ నైపుణ్యాన్ని ప్రపంచమంతటా చాటి చెప్పి దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత ధ్యాన్ చంద్ దేనని కొనియాడారు.ప్రతి విద్యార్థి క్రీడల మీద మక్కువను పెంచుకొని ఇష్టమైన క్రీడలలో మంచి ప్రతిభను కనబరచాలన్నారు.ఆటలు ఆడడం మూలంగా ప్రతి విద్యార్థి మానసిక ఉల్లాసాని పొందవచ్చని అన్నారు.ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారుల ఫోరం జిల్లా సలహాదారుడుగా సమ్మెట సమ్మయ్య గౌడ్



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు29: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా ముఖ్య సలహాదారుడుగా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన సమ్మెట సమ్మయ్య గౌడ్ ఎన్నికయ్యారు.ఎన్నికైన సమ్మయ్య గౌడ్ శుక్రవారం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా.. 250 గజాల ఇంటి స్థలం 25 వేల పింఛన్ అమలు చేయాలని,ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాసరావు,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్,అధికార ప్రతినిధి చల్ల వెంకన్న,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడిసెట్టి గణేష్,నాయిని శ్రీనివాస్ రెడ్డి,అన్నపురం వెంకన్న,కొండ వెంకన్న, తాళ్ల మల్లయ్య,ఎలగందుల శ్యాంసుందర్,ఎండి ఖాజామియా,మిడతపల్లి వెంకన్న ఉద్యమకారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వంతెన కోసం బిఆర్ఎస్ ధర్నా చేయడం విడ్డూరం ఆరె ప్రశాంత్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలోని వాగు వద్ద బిఆర్ఎస్ పార్టీ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని తాజామాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ విమర్శించారు. శుక్రవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లు గొంగిడి సునీత ఎమ్మెల్యేగా ఉండి హై లెవెల్ వంతెన పూర్తి చేయలేదు.కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే వంతెన నిర్మించలేదని ఆరోపణ చేయడం సిగ్గుచేటు అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య గెలిచిన నెల రోజుల నుండే హై లెవెల్ వంతెనల కోసం పట్టుబట్టి మంత్రులను ఒప్పించి 34 కోట్ల రూపాయలను నాలుగు నెలల క్రితం మంజూరు చేయించారు. బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నా వాళ్ల పదేళ్ల బిఆర్ఎస్ పాలన ఏ విధంగా ఉందో ప్రజలకు తెలిపేందుకు చేసిన నిరసన లాగా ఉందని ఎద్దేవా చేశారు. ఆలేరు పట్టణంలో అండర్పాస్ పనులు గత ఎమ్మెల్యే హడావిడిగా గొంగిడి సునీత మొదలుపెట్టి పూర్తి చేయకుండా ఎక్కడి గొంగడి అక్కడే వదిలినట్లుగా పనులు వదిలేసి పూర్తి చేయలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పట్టుబట్టి అండర్ పాస్ పనులు చేయడం అందుకు నిదర్శనం అన్నారు. రెండు మూడు నెలల్లో వినియోగంలోకి వస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని హితువు చెప్పారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జాంగిర్, కర్రి అజయ్, మహేష్ గౌడు, అఖిల్ ,నరేష్ పాల్గొన్నారు.

# మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 29: ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయుతను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు తోటి మిత్రులు. రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన నన్నెపాక రామ్ కుమార్ తండ్రి నన్నెపాక యాదయ్య అనారోగ్యం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న 2003-04 ఏడవ తరగతి బ్యాచ్ మిత్రులు 17000 వేల రూపాయలు 50 కేజీల బియ్యాన్ని మిత్రుడికి అందజేశారు.

# వలిగొండలో మూసి పరివాహక గ్రామాలు జల దిగ్బంధంలో....

- మూసికి మోక్షం ఎప్పుడు గూడూరు నారాయణ రెడ్డి
- బునాదిగాని కాలువ పరిధిలోని గ్రామాల భూములు నీళ్లు లేక వెలవెల...



తొలి అక్షరం/వలిగొండ, ఆగస్టు 29: భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ గారి ఆధ్వర్యంలో బునాది గాని కాలువ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈ వలిగొండ మండలంలో మూసి పరివాహక గ్రామాలు జలధిర్బంధంలో అల్లాడుతుంటే, ఇదే మండలంలో ఉన్న బునాది గాని కాలువ పరిసర గ్రామాల ప్రజలు నీళ్ల సదుపాయం లేక తమ యొక్క భూములను బీడు భూములుగా ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీ గారు స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ మండల శాఖ, జిల్లా శాఖల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా నాయకులు మైసొల్ల రామ నర్సు, బిజెపి వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, యువర్ మోర్చా జిల్లా నాయకులు బుంగమట్ల మహేష్, యువమోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, పైల్వాన్ పురం బూత్ అధ్యక్షులు బంధారపు లింగస్వామి, కర్రే రామకృష్ణ, నవీన్ రెడ్డి, సందీపు, మహేష్, రైతులు పైళ్ళ దేవలాల్ రెడ్డి, గొర్ల ఐలయ్య, గొర్ల శ్రీశైలం, గొర్ల పాండు తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రామ్ నగర్ కాలనీలో విఘ్నేశ్వరునికీ పూజలు

- నిర్వహించిన బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీ విఘ్నేశ్వరుని కమిటీ సభ్యులు గురువారం రోజు గణేశునికి పూజలు చేసి అందరూ బాగుండాలని మొక్కుకున్నా మహిళా భక్తులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, దోంతరబోయిన నవ్య భాస్కర్, యమున,ప్రతికంఠం పావని శంతన్ రాజు, ధనమ్మ, వనజ, చంద్రకళ, మల్లమ్మ ,శిరీష ,సరిత, కల్పన,యాస మానస వెంకట్ రెడ్డి, వరమ్మ, సత్తమ్మ, రేణుక, లక్ష్మి, సుగుణ, అంజమ్మ, లలిత,రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శుక్రవారం రోజున స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో మేరా యువభారత్ యాదాద్రి జిల్లా సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో ప్రపంచ కీడాకారుడు హాకీ మాంత్రికుడు పుల్లెల గోపిచంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం క్రీడాకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కటిక శ్రీనివాస్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మాదాస్ ఫిలిప్,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాదాస్ జోసఫ్,అథ్లెటిక్స్ కోచ్ పూసలోజి కృష్ణ, జాతీయ కో కో క్రీడాకారులు పూల చంద్రకుమార్, హాకీ కోచ్ మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు కళ్యాణ్, లక్ష్మీకాంత్, తుంగ పాండు, వోట్టపు మాధవ్, అనిల్, హాకీ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి వరి పంట రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- ఎకరాకి 15వేలు నష్ట పరిహారం చెల్లించాలి
- అకాల వర్షాల వల్ల మండలంలోని కల్వర్టుల మీదుగా నీరు ప్రవహిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్న కల్వర్టులను హై లెవెల్ బ్రిడ్జిలుగా మార్చాలి: సిపిఎం పార్టీ డిమాండ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29: యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలంలో అతివర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన పత్తి పంట వరి పంట రైతులను ప్రభుత్వం ఆదుకొని ఎకరాకు 15 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో మండల కేంద్రానికి రావలసిన గ్రామాలు కాటేపల్లి,సికిందర్ నగర్,చాడ, ఆరెగూడెం గ్రామాల వద్ద ఉన్న కల్వర్టులను హై లెవెల్ బిడ్జిలుగా మార్చాలని కోరుతూ మండలంలోనీ వివిధ గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వో నాగ దివ్యకి వినతిపత్రం అందజేశారు.

# జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

- క్రీడాకారులను ఘనంగా సత్కరించిన బీఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్





తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 29: హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. జడ్పీ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను విద్యార్దులకు ఉపాధ్యాయులు వివరించారు. శారీరక ఆరోగ్యంతో పాటు, క్రమశిక్షణ, ఉన్నత స్థాయిలో చేరుకున్న వారి గురించి వారు విద్యార్దులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఎల్లారెడ్డి, శేఖర్, పిడిలు శంకర్ నాయక్, బండి వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాగణపతికి ముస్లీం దంపతుల అర్చన



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు29: భారతదేశంలో అన్ని మతాలు ఒక్కటే అనే భావంతో ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తారు.మత సామరస్యాన్ని చాటి చెబుతూ.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామంలో హిందువులు ఘనంగా జరిపే గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.. రెండో రోజు శుక్రవారం గ్రామానికి చెందిన రఫీ అనే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అన్ని మతాల సారం ఐక్యమత్యమనే భావనను తెలియజేస్తూ.. వినాయక చవితి పండుగల్లో తాము పాల్గొని స్వామివారికి పూజలు చేశామని రఫీ దంపతులు తెలిపారు.

# కరెంటు షాకుకు గుర్రై గేదె మృతి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శుక్రవారం రోజు సుమారు నాలుగు గంటలకు దడిగే ఐలయ్య అనే రైతు ఆలేరు నుండి రఘునాథపురం వైపు రోడ్డు పక్కన 11 కెవి మెయిన్ వైరు క్రింద కేబుల్ వైరు పైపులు నాటడం వల్ల కరెంట్ షాకుకు గుర్రై గేదె మృతి చెందడం జరిగింది. సుమారుగా ఆ గేదె విలువ లక్ష రూపాయల విలువ కలదు. ఈ గేదె మృతి పట్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ రామారావు సందర్శించారు. ప్రభుత్వం అధికారులు కేబుల్ యజమాన్యంపై చర్య తీసుకుని ఐలయ్య అనే రైతుకు న్యాయం చేయగలరని కోరుచున్నామని కాచారం గ్రామస్తులు కోరుతున్నారు.

# వలిగొండ మండల స్థాయి స్కూల్ గేమ్స్.....






తొలి అక్షరం/వలిగొండ, ఆగష్టు 29: శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో తేదీ ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 1వరకు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ సుంకోజు భాస్కర్,MPDO జలేందర్,బహుమతుల మాజీ సర్పంచ్ దాత పబ్బ ఉపేందర్ బోస్ గారు, మరియు మండల వ్యాయామ ఉపాధ్యాయులు పిడి, స్వామి రాజ్, చండీదాస్, ఎక్కల దేవి మల్లేశం, పాల్. తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితా విడుదల

### - ఓటర్లను జాబితా పరిశీలించాలన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా విడుదలయిందని వెంటనే పరిశీలించాలని తెలియజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.గురువారం ఆగస్ట్ 28న స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా విడుదలయిందని ప్రతీ గ్రామ పంచాయితీలో ప్రచురితమయింది. ఆగస్ట్ 29, 30,31 మూడు రోజులు ప్రతీ కార్యకర్త, నాయకులు ఓటరు జాబితా సేకరించి గ్రామ స్థాయిలోనే పరిశీలించి ఆగస్ట్ 31వ తేదీ లోగా అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదలవుతుందని తెలియజేసారు.

## ఒగ్గు సూర్యకళ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన బైండ్ల కళాకారులు రాణా ప్రతాప్ తల్లి ఒగ్గు సూర్యకళ గురువారం రోజు స్వర్గస్థులైన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి భౌతికకాయానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.

## కొండకింది చిన వెంకట్ రెడ్డి దశదినకర్మకు హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:**స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త కొండకింది చిన వెంకట్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి. “విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు” అన్న నమ్మకంతో విద్యా సంస్థలు నెలకొల్పి, లాభాపేక్ష లేని విద్యను అందించారు. విద్యావేత్తగా ఆయన చేసిన కృషి అపారమైనది అని వారి ఆశయాలు, స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగడం మా బాధ్యతగా భావిస్తున్నాను అని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు.

## జువైనల్ హోమ్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ పట్టణంలోని జువైనల్ హెూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన హెూమ్ లోని గదులు పరిసరాలు ,కిచెన్ షెడ్ , డైనింగ్ హాల్, టాయిలెట్స్ పరిశీలించి, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడారు. జువైనల్ హెూం లో ఉన్న వివిధ రకాల పిల్లల గురించి వివరాలు తెలుసుకున్నారు,అనాథ పిల్లలు, ఇంటి నుంచి పారిపోయినవారు, మాదకద్రవ్యాలకు బానిసలైన, పిల్లలు, చిన్న చిన్న కేసుల్లో ఉన్న బాల సదనంలోని బాలుర వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.వారిలో మార్పు కోసం క్రీడా సాంస్కృతిక సామాజిక అంశాల మీద శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ఇట్టి తనిఖీ లో జువైనల్ హెూం సూపరింటెండెంట్ కృష్ణవేణి, డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో ఒక భాగం కావాలి

**● ప్రస్తుత పరిస్థితుల్లో చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరం ● జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చదరంగం కోచ్ వానరసి జగన్‌కు సన్మానం ● సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 29:** ప్రస్తుత సమాజ పరిస్థితులలో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అంటూ, క్రీడల వలన మానసిక శక్తితో పాటు, శారీరక శక్తి కూడా పెరుగుతుందని, క్రీడలలో విజయం సాధిస్తే క్రీడాకారుల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని, క్రీడలలో నైపుణ్యం సంపాదించుకుంటే ఒక మనిషి ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, చదరంగం ఆడటం వలన మానసిక శక్తి మరింత బలపడుతుందని, జ్ఞాపకశక్తి బాగా పెరిగి చదువులో ఉన్నతంగా ఉంటామని, పోటీ పరీక్షలను తట్టుకొని విజయం సాధించే దిశగా పయనిస్తామని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అన్నారు. ఈరోజు హాకీ దిగ్గజం ధ్యానచంద్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, కళాశాల పూర్వ విద్యార్థి షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ను ఆత్మీయంగా శాలువతో సన్మానించి సత్కరించారు. క్రీడాకారులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడలను కూడా నేర్చుకుని, క్రీడల్లో నైపుణ్యం సంపాదించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థుల కోసం చెస్, క్యారమ్స్, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో పోటీలు అద్భుతంగా తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రిన్సిపల్ కమలా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో ఉత్సాహవంతమైన క్రీడా స్ఫూర్తిని రగిలించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.


## ఆది కర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,ఆది కర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు,శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, సంబంధిత విభాగాల అధికారులతో కలసి ఆయన ఆది కర్మయోగి అభియాన్ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు, అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (18) మండలాలు (92) గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో భాగంగా ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, పీఎం జనరల్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి , యోజన రేషన్ కార్డు, సికిల్ సెల్ టెస్టులు రాయడం, చేయడం,వందరోజుల పని దినాలు, ముద్ర యోజన కింద లోన్స్, ఫారెస్ట్ రైట్ యాక్ట్, పైన విడుదలవారీగా అవగాహన కల్పించడం జరిగిందని, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, ఉపాధి అవకాశాలు, ట్రైబల్, ఫారెస్ట్,డి ఆర్ డి ఏ, హెల్త్, మిషన్ భగీరథ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ,ద్వారా ప్లానింగ్, ఇంప్లిమెంటేషన్, మానిటరింగ్, చేస్తూ అన్ని విభాగాలు సమన్వయంతో మద్దతు ఇస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు, ప్రభుత్వాలు తెలిపిన ప్రకారం రాష్ట్రస్థాయి నుండి జిల్లా,బ్లాక్, గ్రామ స్థాయి వరకు పక్కాగా పథకం అమలు ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల అభ్యున్నతికై అభివృద్ధికి ఏడు విభాగాలతో మాస్టర్ ట్రేనర్స్, బ్లాక్ ట్రేనర్స్, విలేజ్ మాస్టర్ ట్రైనర్స్ లతో ( 92 ) హ్యాబిటేషన్లలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశీ రామ్ నాయక్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిస్టిక్ సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకలు

**● డ్రైనేజీ వ్యవస్థ సరిచేసి వరద నీరు నివాస ప్రాంతాలకు రాకుండా చేయాలీ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఆలేరు పట్టణం మున్సిపల్ పరిధిలోని లోతట్టు ముంపు ప్రాంతాలైన కుమ్మరి వాడ,పెద్దమ్మవాడ, రంగ నాయకుల వీధి, సిల్క్ నగర్, మార్కండేయ కాలనీ, తదితర ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి వరద నీరు నివాస ప్రాంతాలకు రాకుండా చేయాలని ఆలేరు పురపాలక కమిషనర్ కి భారతీయ జనతా పార్టీ ఆలేరు శాఖ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాను నరేందర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్, ఎలగలా వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుక్కరాజు, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, సీనియర్ నాయకులు తోట మల్లయ్య, తోట వెంకటయ్య, కటకం సత్యనారాయణ, పత్తి రాములు, దయ్యాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం వంతెన ఇప్పుడు గుర్తుకు వస్తుందా? మీ బిఆర్ఎస్ హయాంలో ఏమిచేసింర్రూ..

**● ఆలేరు పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఏజాజ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:** ప్రజల్లో బిఆర్ఎస్ పట్టు కోల్పోయింది.పదేళ్లు పరిపాలించి లక్షల కోట్లు అప్పు తెచ్చి ప్రభుత్వం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది అని శుక్రవారం నాడు ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ ఆరోపించారు. గొంగిడి సునీత ఎమ్మెల్యేగా 10 ఏళ్ళు ఉంది కదా! ఏం చేసింది. ఓట్ల కోసం వంతెన ఇప్పుడు గుర్తొస్తుందా! చిల్లర రాజకీయాలు మానుకోవాలి. కెసిఆర్ చేసిన అప్పులు కట్టలేక రాష్ట్ర ప్రభుత్వం నానా తంటాలు పడుతుంది. అయినప్పటికీ 34 కోట్లతో నాలుగు నెలల క్రితమే మంత్రి వచ్చి పనులను ప్రారంభించారు.అదేదో తమ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొలనుపాక హై లెవెల్ వంతెన ఎందుకు చేయలేదో చెప్పాలని గొంగిడి సునితను ఏజాజ్ ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవాలని ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తే ప్రజలు పట్టించుకోరు. వచ్చే వర్షకాలం ప్రారంభానికి ముందే బ్రిడ్జి ప్రారంభం అయ్యి ప్రజలకు వాడుకలో ఉంటుంది. ప్రజాపాలన వలన ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఊర్కోలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.

## కొలనుపాక బిక్కేరు వాగుపై వంతెన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:** ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ప్రతిపక్షాల కుట్ర అసలు మీరు సిగ్గు లేకుండా గత పది సంవత్సరాలు పరిపాలనలో ఉండి కూడా మీరు చేయలేని మీకు చేతకాని పనులన్నీ మన నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలన్న వడివడిగా అన్ని పనులు ప్రారంభిస్తూనే ముందుకు సాగుతున్నారు. సిగ్గు శరం ఉండాలి మీరు మాట్లాడడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గానీ మాజీ ప్రజాప్రతినిధులకు గాని పది సంవత్సరాలు మీకు చేతగాలేదు ఒక్క వంతెన ఒక్క రోడ్డు కూడా వేయలేదు. గ్రామాల్లో ఈ ప్రగతి ఆ ప్రగతి అని చెప్పేసి పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమై ప్రజాధనాన్ని మొత్తం వృధా చేసింర్రు మీరా ఇయాల అభివృద్ధి గురించి మాట్లాడేది. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులకు ఎవరికి లేదు గుర్తుంచుకోండ్రి ఎందుకంటే 10 ఏండ్లు మీ పరిపాలనలో ఆలేరు నియోజకవర్గంలో 50 ఏళ్లు వెనుకబడింది గొంగిడి సునీతమ్మ పేరు తగ్గట్టు ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడేసిన గొంగడి అక్కడనే ఉంది.మన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న తీసుకు వస్తున్న అభివృద్ధి పనులలో భాగంగా నీళ్లు నిధులు పుష్కలంగా ఆలేరు నియోజకవర్గం అంతట గ్రామ గ్రామాన అందుతున్నాయి. పదేండ్లు ఎందుకు చేయలేదు. మీరు లో లెవెల్ బ్రిడ్జి అని చెప్పేసి అర కొర నిధులతో ఏదో మొక్కుబడిగా 3కోట్ల తోటి మీరు శంకుస్థాపన చేసి వదిలేసిన బిక్కేరు వాగుపై కొలనుపాక గ్రామ సరిహద్దుల్లో వాస్తవానికి వాహన రద్దీ నీటి ప్రవాహం దృష్ట్యా దానికి హై లెవెల్ బ్రిడ్జి అవసరం పడుతుంది నిపుణుల పర్యవేక్షణలో బ్రిడ్జి ఎస్టిమేషన్ వేపించి హై లెవెల్ బ్రిడ్జికి దాదాపు 7 కోట్లు సాంక్షన్ చేపించి డైరెక్ట్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం చేయనున్నాం .ఈ బ్రిడ్జి పని పూర్తి ఆరు నెలల లోపు కంప్లీట్ చేసి అందుబాటులోకి తెచ్చే దమ్మున్న ప్రజా ప్రతినిధి మన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలన్న. మీ లెక్క శిలాఫలకాలకు ఓపెనింగ్ లకు మాత్రమే పరిమితం కాదు. మేము ప్రతి పని మొదలుపెడతాం పూర్తయ్యే వరకు విడిచిపెట్టం గుర్తుంచుకోరి అసలు మీకు ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదు. ఆలేరులో మాట్లాడే అర్హత లేదు. ఇంకొకసారి మాట్లాడి మీ ఇజ్జత్ తీసుకోకుర్రి ఎందుకంటే మీరు చెయ్యలేని చేయాల్సిన చాలా పనులు మన ఎమ్మెల్యే ఐలన్న చేస్తున్నారు. ఈ దుష్ప్రచారాలు మీలాంటి దుష్టులకు మాత్రమే వస్తాయి. మీరు ఎన్నిఅన్నను బీర్ల ఐలన్నపనులు చేసుకుంటూ పోతునే ఉంటాడు వారు ప్రజలకు మేలు చేయడం ప్రభుత్వ ఫలాలు అందించడమే మన ఐలన్న కర్తవ్యం అంటున్న ఆలేరు మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కొండ్రోజు వెంకటేశ్వర రాజు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో లోపించిన పారిశుధ్యం

**● అపరిశకృతంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి**

**● ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్**






**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 29:** రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రత పాటించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించి విద్యారులను సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగిందిమాట్లాడుతూ పాఠశాల తరగతి గదుల ముందే పిచ్చిమొక్కలు అపరిశకృతంగా పెరగడంతో పాములు,దోమలు, పందులు, కోతులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. వర్షా కాలం కావడంతో సీజనల్ వ్యాదులు ప్రాబ్లలే అవకాశం ఉందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వార్తిస్తూన్నారు సొంత పాఠశాలనే ఇలా అద్వానంగా ఉంటే మిగతా పాఠశాలలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు.వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల ఆవరను పరిశుభ్రంగా ఉంచి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు యాదాసు చరణ్, వంగల సాయితేజ,కార్తీక్ సంతోష్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండలంకి చెందిన రాస వెంకట్ ముదిరాజ్‌కి ఘనంగా సత్కారం



**తొలి అక్షరం/వలిగొండ,ఆగష్టు 29:** కొలి సమాజ్ జాతీయ (యువజన విభాగం) ముదిరాజ్ ఉపాధ్యక్షుడు అయినందుకు వలిగొండ మండల పరిధిలోని ముదిరాజ్ ముఖ్య నాయకులు, రాస వెంకట్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ముఖ్య నాయకులు, పిట్టల ప్రవీణ్, మారబోయిన జనార్ధన్, బోళ్ల సుదర్శన్, మాటూరు కృష్ణ, చెవ్వ వెంకటేశం, చెవ్వ రమేష్, బుంగమట్ల మహేష్, రాస శ్రీశైలం, కురవలి, గూడవల్లి కృష్ణ, అంబటి రవి, శోకం సాయిలు, నిమ్మల కృష్ణ, పిట్టల కుమార్, అజయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాస వెంకట ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం బీసీ డీ నుంచి బిసి ఏ లోకి మార్చడం కోసం నా వంతుగా సాయ శక్తుల కృషి చేస్తా అన్నారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన పర్వతాలు, జంగయ్య శుభాకాంక్షలు

**షాద్ నగర్ నియోజకవర్గ సీపీఐ ఏఐఎస్ఎఫ్ నాయకుల సమక్షంలో సన్మానం**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 29:** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలలో షాద్నగర్ నియోజకవర్గం చెందిన నాయకులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు 3వ సారి రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు. మొదటి సారిగా ఈ నియోజక వర్గానికి చెందిన కామ్రేడ్ బుద్ధుల జంగయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా వారికి శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను మండల కార్యదర్శిలు ఎండి వెంకటేష్ గడ్డం జంగయ్య శకీల్ నర్సింలు ఎం గోవింద నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ తదితరులు కామ్రేడ్ పర్వతాలు, కామ్రేడ్ బుద్ధుల జంగయ్యలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పనుగంటి పర్వతాలు గారు మాట్లాడుతూ అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగించే బాధాకరమైన విషయం అని ఆయన సంస్మరణ సభ ఆగస్టు 30న రవీంద్రభారతిలో జరుగుతున్నందున ఈ నియోజకవర్గంలో ఉంటే పెద్ద ఎత్తున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/కేసముద్రం, ఆగస్టు 29:**గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కేసముద్రంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని తెలుగు విభాగాధిపతి సోమ ప్రవీణ్ ప్రారంభించి, భాషా ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ – “తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం. గిడుగు వెంకటరామమూర్తి గారి జయంతిని పురస్కరించుకొని జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం మనందరికీ గౌరవదినం” అని అన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు మాట్లాడుతూ – “మన భాషను కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి విద్యార్థి బాధ్యత. ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పు లేదు, కానీ మన తెలుగు మాధుర్యాన్ని మరిచిపోవద్దు” అని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కవితలు, వ్యాసాలు, ప్రసంగాలతో తెలుగు భాషా వైభవాన్ని ప్రతిబింబించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, అలువాల. యాదగిరి , మహమ్మద్ మున్ని, . జి. రమేష్, ఎస్. రవి, బి. మంజుల, కె. రమాదేవి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమం

**● ముఖ్య అతిథులుగా బీసీ జేపీసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ఆగస్టు 29:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో గల చిల్లాపురం రోడ్డులో ఉన్న రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి,బీసీ జేపీసీ కో-కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ మాట్లాడుతూ,తెలుగు భాష కొరకు పాటుపడిన గొప్ప వ్యక్తుల్లో ఇతను ఒకరని తెలియజేశారు,విద్యార్థులకు మాతృభాష తెలుగులో పాఠాలు బోధించాలని తెలియజేసిన వ్యక్తని అలాగే తెలుగు భాష కోవిదుడని తెలియజేయడం జరిగింది.అతని జన్మ దినోత్సవం రోజున తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం ఎంతో గర్వకారణమని తెలియజేస్తూ సంతోషదాయని ఆయన చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల మధుసూదన్ రెడ్డి,బీసీ సంఘం నాయకులు కె.పి.రాజు,ఉపాధ్యాయ బృందం రవి,కోటేశ్వరరావు,ఆసిఫ్, వెంకట్ రెడ్డి,స్వరాజ్యం,విజయలక్ష్మి లలిత,అనిత,జ్యోతి,సరిత,సుమతి దీపిక తోపాటుగా విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొమ్మారెడ్డి శేఖర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్రీ. శే కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి , అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ ,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య , బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి , నాయకులు ఈదునూరి యాకయ్య , కారింగుల సురేష్ , రావుల భాస్కర్ రెడ్డి , గరికపాటి శ్రీనివాస్ , దుగ్గి వెంకట్ రెడ్డి , నెక్కొండ బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు , గడ్డం వెంకన్న , డోలి రవి , బోనాల హరీష్, ఈదునూరి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలి

**● రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్**



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 29:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల 31 ఆదివారం ఉదయం 10.30 గంటలకు బాలాజీ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ ప్రకటనలో తెలిపారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గౌరవనీయులు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ,డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ గారు , రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ గారు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట్రాం నర్సయ్య ముదిరాజ్ గారు హాజరవుతారని రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు, ముదిరాజుల రాజకీయ భవిష్యత్ దిశా నిర్దేశం, రానున్న ఎన్నికల్లో ముదిరాజుల పక్షాన నిలబడి ముదిరాజులను గెలిపించడం కొరకు, మహబూబాబాద్ జిల్లాలో ముదిరాజులు,ఆర్థికంగా, రాజకీయపరంగా అభివృద్ధికి, భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన చేయుట కొరకు సమావేశంలో చర్చించనున్నారు. కావున ఈ సమావేశానికి ముదిరాజుల అందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# తల్లిపాలతో సమానమైనది తెలుగు భాష, తెలుగు భాషను మరువద్దు.

**● క్రాంతి హై స్కూల్‌లో తెలుగు భాష దినోత్సవం**

**● ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్**

**● తెలుగు ఉపాధ్యాయుడు అప్పం సదానందం**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అదే విధంగా ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని అమ్మ యొక్క పాలతో పోల్చడం జరిగింది.అమ్మ పాలు తాగితే ఎంత అమృతంగా ఉంటుందో అలాగే తెలుగు భాష కూడా అంతే స్వచ్ఛమైనది అంటూ తెలుగు భాష గొప్పదనాన్ని చాటారు. అదేవిధంగా తెలుగు భాష యొక్క గొప్పతనం కూడా మాటల్లోను వ్యక్తీకరణలోను భావా ప్రకటనలోనూ తెలుగు భాషకు గొప్పదనం చాలా గొప్పది అని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఆడిటోరియంలో తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు. అదేవిధంగా క్రీడలు కూడా మానసిక ఉల్లాసాన్ని మరియు ఉత్సాహాన్ని శారీర దారుఢ్యాన్ని పెంపొందించే విధంగా క్రీడలు కూడా విద్యార్థికి ముఖ్యమని క్రీడా దినోత్సవం కూడా ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని క్రీడల పట్ల ఆసక్తి చూపించి, క్రీడలను కూడా అభ్యసించాలని క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఆ క్రీడల గురించి గొప్పగా మాట్లాడడం జరిగింది. ఈ క్రీడా దినోత్సవం కార్యక్రమంలో పి ఈ టి అనిత పాల్గొన్నారు, ఈ తెలుగు భాష మరియు కీరా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో పాల్గొన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జి సంపత్,సిహెచ్ రాజమౌళి, సిహెచ్ సూరయ్య, పి సుమన్, బి రమేష్, అదేవిధంగా ఉపాధ్యాయిని లు ఈ, మాధవి, రవళి,శిల్ప, పద్మ,కవిత, రమాదేవి,అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని పాటల పోటీలను మరియు ఉపన్యాస పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు నాగేశ్వరు చే బహుమతులు అందించడం జరిగింది.

# గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా ప్రజలకు అసౌకర్యం లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి: సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి



**తొలి అక్షరం/ మిర్యాలగూడ/ ఆగస్టు 29:** మిర్యాలగూడ సబ్-కలెక్టర్, నారాయణ అమిత్ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని గల 1)దామరచర్ల మండలం వాడపల్లి, 2) వేములపల్లి మండలం వేములపల్లి గ్రామం, 3) అనుముల మండలం 14 మైల్ గ్రామం మరియు 4) పెద్దవూర మండలం దయ్యాల గండి (నాగార్జునసాగర్) నందు ఏర్పాటు చేసిన అన్ని గణేష్ నిమజ్జన కేంద్రాలను సందర్శించి నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా ఏర్పాట్లను సబ్-కలెక్టర్ సమీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా, జనసమూహ నిర్వహణ కోసం పోలీసు సిబ్బందిని, అత్యవసర అవసరాల కోసం వైద్య బృందాలను, నిరంతర విద్యుత్ సరఫరాను, తగినంత పారిశుధ్య చర్యలను సక్రమంగా అమలు చేయాలని సబ్-కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా, ప్రజలకు అసౌకర్యం లేకుండా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బంది మరియు వైద్య, విద్యుత్, శాఖ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# రిషిత డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**హాజరైన అందే బాబయ్య, మరియు నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 29:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జడ్చెర్ల రోడ్డులోని ఏబి కాంప్లెక్స్‌లో సద్గుణ శివకృష్ణలు ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు అందె బాబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెంటల్ హస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిఎస్ సుధీర్, ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి యువనాయకులు శ్రీకాంత్ గౌడ్, దినేష్ సాగర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డిఎఫ్‌లో భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు వేడుకలు

**- ఆర్‌డిఎఫ్ ప్రధానోపాధ్యాయులు చేరాలు**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా కొండ మండల కేంద్రంలోని ఆర్డీఎఫ్ రెడ్లవాడ పాఠశాలలో భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ అని ఆర్డీఎఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ చేరాలు అన్నారు. ఈమేరకు శుక్రవారం నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గల ఆర్డీఎఫ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ఆర్డీఎఫ్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పీఈటీ జాటోత్ నాగేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణను పచ్చని వనలతో కూడిన రాష్ట్రంగా చేద్దాం

**హరిత మిత్ర అవార్డు గ్రహీత.... దైద వెంకన్న..**



**తొలి అక్షరం/ మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురులో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్కలు నాటారు.ఫోన్ కొట్టు కింది మొక్కలు పట్టు కార్యక్రమంలో ఫోన్ చేసి మొక్కలు కావాలి అని అడిగిన వెంటనే మొక్కలు ఇస్తున్నాను. తన క్లాస్ మెంట్ అయిన నెల్లికుదురు కు చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మల్యాల నర్సయ్య ఫోన్ చేసి మొక్కలు కావాలి అనగానే నెల్లికుదురుకు వెళ్లి మామిడి,నేరేడు, మందరం,షో అన్ని కలిపి 20 మొక్కలు వారి ఇంటి ఆవరణంలో మిగిత క్లాస్ మెట్స్ తో కలసి మొక్కలు నాటరు. వెంకన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కలిసి మన బాధ్యతగా రాబోయే భవితరాల కోసం మొక్కలు నాటినట్లు అయితే తెలంగాణను పచ్చని వనలతో కూడిన రాష్ట్రంగా చేయవచ్చని తెలిపారు.ప్రకృతి విధ్వంసం ముందు పేదవాడైన. కోటీశ్వరుడిన ఎవ్వరైనా సమానమేనని తెలియజేస్తూ ఇలాంటి విధ్వంసం నుంచి మానవులు క్షేమంగా ఉండాలి అంటే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. ప్లాస్టిక్ కవర్లును,జల కాలు ష్యం, చెట్లను నరకడం ఆపి చెట్లను పెంచాలి. అని అన్నారు బత్తిని నవీన్,సిలివేరు శ్రీను, పోటుగంటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గడ్డం శీనుకు సన్మానం






**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 29:** పెద్దలు కవి రచయిత పరిశోధకులు విమర్శకులు సహృదయాలు స్నేహశీలి డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య పిలుపు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లో మాతృభాష దినోత్సవ సందర్భంగా గడ్డం శీను ను ప్రధాన వక్తగా పిలవడం జరిగింది. గడ్డం శీను మాట్లాడుతూ మీ ఆహ్వానం ఆనందం భరితం అని అధ్యాపక బృందానికి తెలిపినాడు. మన పల్లె పాట నన్నుగన్న నా పల్లె తల్లి రా పాటను విద్యార్థులకు అధ్యాపకులకు చూపించడం జరిగింది. వారు ఎంతో సంతోషించి పల్లె గొప్పతనం గురించి వివరించడం జరిగింది. గడ్డం శీనుకు సన్మానం చేయడం జరిగింది. గడ్డం శీను మాట్లాడుతూ ఎంత మంచి ఆదరణ ఆప్యాయతలు చూపించిన కళాశాలకు ప్రధానా చార్యులకు, అధ్యాపక బృందానికి ముఖ్యంగా కృష్ణ కౌండిన్యకు అందరికీ హృదయపూర్వక నమస్సుమాంజలను తెలిపినాడు.

## సమాజంలో గురువు స్థానం గొప్పది పదవి విరమణ కొత్త జీవితానికి నాంది

**- మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వీర రత్నమాల వారి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యకరమైనికి హాజరై వారితో గతం లో పనిచేసిన అనుభవాలను గుర్తుచేసు కుంటూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియచేసారు.సమాజానికి జ్ఞానాన్ని అందించే గురువు స్థానం చాలా గొప్పది పదవి విరమణ అనేది ఉద్యోగస్తులకు కొత్త జీవితానికి నాందిగా భావించాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం పదవి విరమణ పొందిన ఎంఈఓ రత్నమాల ని సన్మానించినా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి ,మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి శాలువా పుష్పగుత్యంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మారం రాము , తాటిపల్లి శివ , ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన, మాదిగ వర్గాల ఆశా కిరణం

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మహేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన వికలాంగులు ఆసర పెన్షన్ దారులు సన్నాక సమావేశానికి హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సమావేశానికి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల బడుగు బలహీన వర్గాల కు సంబంధించిన నాయకులు తరలివచ్చి ఆశేష మైన ప్రజాదరణ మరియు ప్రజానీకం ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సభ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి కృషి చేసి సభను విజయవంతంగా చేయడం జరిగింది. అందుకు గాను కృషి చేసిన ఈదునూరి వెంకన్న నూ మంద కృష్ణ మాదిగ అభినందించడం జరిగింది.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

- పలు మండపాలలో హారతులతో మహిళల సందడి
- మండల కేంద్రంలో సుమారు మహిళలు 200 మంది వరలక్ష్మీ వ్రతాలు





**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 29:** మండల కేంద్రంలో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం చౌరస్తా. గాంధీ బజార్. పొట్టి శ్రీరాములు ఓం సాయి భక్త బృందం హైస్కూల్ మారుతి నగర్ తో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం శ్రీ విఘ్నేశ్వర స్వామిమండపాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం అధ్యక్షులు మధు మాట్లాడుతూ... గత 40 సంవత్సరముల నుండి చౌరస్తాలో శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాన్ని పెట్టి దాతల సహకారంతో తొమ్మిది రోజులు నవరాత్రులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు సుమారు 35 మంది మహిళలు వరలక్ష్మి పూజ కార్యక్రమానికి వచ్చిన మహిళలకు ప్రతి మహిళకు ఒక చీర పంపిణీ చేసినట్లు తెలిపారు అనంతరం దేవేందర్ శర్మ మాట్లాడుతూ... శ్రావణ మాసంలో, ముఖ్యంగా పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతాలు విగ్నేశ్వర మండపాలలో లక్ష్మీ దేవిని పూజించడం ద్వారా చేస్తారు, దీని వల్ల భక్తులకు సంపద, సంతానోత్పత్తి, ఆరోగ్యం, శాంతి వంటివి లభిస్తాయని నమ్మకం. **వరలక్ష్మీ వ్రతం యొక్క ప్రాముఖ్యత:శ్రావణ మాసం:** శ్రీ మహావిష్ణువుకు ఇష్టమైన శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. **కోరిన వరాలు:** ఈ వ్రతాన్ని నిష్ఠగా ఆచరిస్తే, శ్రీమహాలక్ష్మి కరుణించి కోరిన వరాలు ఇస్తుందని భక్తుల విశ్వాసం. **కుటుంబ శ్రేయస్సు:** వివాహిత స్త్రీలు తమ కుటుంబాల శ్రేయస్సు కోసం, దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని ఈ వ్రతాన్ని చేస్తారు. **అష్టలక్ష్మి కటాక్షం:** ధన, ధాన్య, విజయ, సంథాన, ధైర్య, విద్యా, వైభవ, శాంతి రూపాల్లోని అష్టలక్ష్మి కటాక్షం లభిస్తుందని నమ్ముతారు. **ఆచారాలు: గణేశ పూజ:** లక్ష్మీ దేవిని పూజించే ముందు గణేశుడిని ప్రార్థించడం ద్వారా వ్రతాన్ని ప్రారంభిస్తారు.**కలశ స్థాపన:** వరలక్ష్మీ వ్రతం కలశ స్థాపనతో ప్రారంభమవుతుంది.**తోరం కట్టడం:**పూజ సమయంలో పవిత్రమైన దారాన్ని కట్టడం చేస్తారు, దీనిని 'తోరం' అంటారు. **నైవేద్యాలు:** ఈ వ్రతానికి ప్రత్యేకమైన నైవేద్యాలు, మంత్రాలు ఉంటాయి. అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు సిహెచ్ విక్రమ్ రమేష్. ఏరా నాగి రమేష్. కే జగదీశ్వర్. అభినయ్. శ్రీనివాస్. యాదగిరి తో పాటు భక్తులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ

### విద్యార్థులు క్రీడల్లో రాణించాలి దేశానికి మంచి పేరు తేవాలి : డిఎస్పి తిరుపతిరావు






**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 29:** కేసముద్ర మున్సిపాలిటీ పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నుండి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వరకు కేసముద్రం మండల సీనియర్ హాకీ మరియు బాస్కెట్బాల్ క్రీడాకారులు మరియు హై స్కూల్ విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం వన్ కె రన్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాద్ డిఎస్పి శ్రీ తిరుపతిరావు మరియు కేసముద్రం మార్కెట్ చైర్మన్ శ్రీ గంటా సంజీవరెడ్డి గార్లు హాజరై జెండా ఊపి రన్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ఉత్సాహంగా రన్ లో ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు పరిగెత్తారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మహబూబాద్ డిఎస్పి తిరుపతిరావు గారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆగస్టు 29, 2012 నుండి ఈ క్రీడా దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తున్నారని క్రీడాకారులు ధ్యాన్ చంద్ స్ఫూర్తిగా తీసుకొని దేశానికి మంచి పేరు తేవాలన్నారు. గంట సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మరియు క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడ పాఠశాలలను ఏర్పాటు, అచ్యునత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సత్కరిస్తున్నారని తెలిపారు కాబట్టి క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి పట్టుదలతో ఆడి ఉన్న శిఖరాలు చేరుకొని మన గ్రామానికి రాష్ట్రానికి దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం వేం ట్రస్టు ద్వారా జాతీయస్థాయిలో రాణించిన కేసముద్రం చెందిన క్రీడాకారులకు హాకీ మరియు బాస్కెట్బాల్ క్రీడాకారులకు సన్మానం చేయడం జరిగింది, దానితోపాటు 25 వేల విలువైన క్రీడా సామాగ్రి బాస్కెట్బాల్స్ హాకీ స్టిక్స్ బ్యాడ్మింటన్ రాకెట్స్ వాలీబాల్స్ టెన్నికోల్ రింగ్స్ మొదలగునవి వేం ట్రస్ట్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది.సిఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్ రాజ్, స్థానిక నాయకులు రావుల మురళి,అల్లం నాగేశ్వరరావు, బండారు వెంకన్న, బండారు దయాకర్, బనిశెట్టి వెంకటేష్, సతీష్, కదిర సురేందర్, స్థానిక హెచ్ఎం బి రాజు, ఎంఈఓ కాలేరు యాదగిరి, పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, దామల్ల విజయ్ చందర్ తో పాటు మండల క్రీడాకారులు మరియు ప్రజా ప్రతినిధులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

# మీకోసమే నేనొచ్చాను..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- స్థానిక సమరంలో విజయం సాధిద్దాం
- విభేదాలు పక్కన పెట్టి విజయానికి కృషి చేద్దాం
- కేశంపేట మండల కార్యకర్తలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు



**తొలి అక్షరం/కేశంపేట, ఆగస్టు 29:** నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.. నన్ను గెలిపించేందుకు కంకణం కట్టుకొని రాత్రింబవళ్లు పోరాడారు.. నేను గెలిచా.. ఇప్పుడు మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటా.. ఏవైనా విభేదాలు ఉంటే వాటిని పక్కన పెట్టి విజయానికై కృషి చేద్దాం రండి.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కేశంపేట మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శు క్రవారం కేశంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థులు విజయం సాధించే దిశగా ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని చెప్పారు. నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన కార్యకర్తల కోసం తాను కూడా రాత్రింబవళ్లు గెలుపు కోసం కృషి చేసి మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. విడిపోతే చెడిపోతామని రాజకీయాలు ఎవరికి శాశ్వతం కావని అందరి మధ్య ఉండే స్నేహభావం ఆప్యాయత అభిమానం ఎంతో గొప్పగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఐక్యత ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో లేనిపోని రాజకీయాలకు బలి కావద్దని పార్టీ సూచించిన వ్యక్తులను శక్తులుగా మలిచి గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పార్టీ ప్రణాళికా బద్ధంగా స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగుతుందని సూచించారు. ఇలాంటి అనుమానాలు పెట్టుకోకుండా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఐక్యతగా సమిష్టి కృషితో విజయాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఇకపై స్థానిక సంస్థల కోసం ఎలా పనిచేయాలో కొన్ని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తనిఖీ






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** నెల్లికుదురు పోలీసు స్టేషన్ కు చేరుకున్న ఎస్పీ పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంలో ఎస్పీ స్వయంగా మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పనిచేసే పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నెల్లికుదురు పిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ ప్రారంభించారు. వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని, పోలీస్ స్టేషన్ వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లను ఆదేశించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు.పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ క్రిష్ణ కిషోర్, డిసిఆర్బి సీఐ సత్యనారాయణ , సీఐ టీ గణేష్,ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కురవిలో పట్టుబడిన నకిలీ పాస్ పుస్తకాల ముఠా...

**మహబూబాబాద్ జిల్లాలో నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేసి రైతులను మభ్యపెట్టి, లోన్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన జిల్లా పోలీసులు..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పాస్ పుస్తకాలతో లోన్ లు కాజేస్తూ బ్యాంకులకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. తీగలాగితే మరింత అవినీతి డొంక కదులుతుందని, అరెస్ట్ అయిన ముగ్గురే కాకుండా మరికొందరు పాత్రధారులు, సూత్రదారులు బయటకు వస్తారంటున్నారు.ప్రజలు కురవి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ..అక్రమవ్యవహారానికి సంబంధించిన వివరాలను మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు వెల్లడించారు. **అరెస్ట్ అయిన వారి వివరాలు...** ఎ1. మూడ్ బాలాజీ S/o రాజు, వయస్సు: 35 సంవత్సరాలు, కులం: ST లంబాడా, Occ:: వ్యవసాయం, R/o మచ్యాతండా, కురవి 7897553300.ఎ2. బానోత్ హరికిషన్ S/o చంద్రు, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: ST లంబాడా, Occ: వ్యవసాయం, R/o కన్నతండా, అమనగల్, మహబూబాబాద్ ఎ3.బానోత్ వర్జన్ S/o దేవిసింగ్, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: ST లంబాడ, Occ: వ్యవసాయం, R/o ఓట్లాపురం గ్రామం, జాఫర్ ఘడ్ మండలం,, 7989102257. లోన్ కోసం బ్యాంక్ ల దగ్గరికి వెలితే కనీసం పట్టించుకోకుండా, సవాలక్ష కొర్రీలతో రాచిరంపాన పెట్టే బ్యాంకు సిబ్బంది తీరుతో విసిగి వేసారిపోయి ఇంక తమకు లోన్ రాదు, అంతో ఇంతో ఖర్చయినా సరే లోన్ ఇప్పించే వారుంటే బాగుండు అనే పరిస్థితి లో ఉన్నవారిని టార్గెట్ చేసుకున్న పై ముగ్గురు నిందితులు మరికొందరి సహకారంతో నకిలీ పాస్ పుస్తకాల దందాకు తెరతీశారు. వీరు ముగ్గురు కలిసి కురవి మండలంలో కొంతమంది రైతులను మభ్యపెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం అని దానికి ఖర్చు అవుతుంది అని చెప్పి, వారు ఒక్కో పాస్ బుక్ కి రూ.10,000 వసూళ్లు చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారు. వ్యవహారం అంతా వాళ్లే చూసుకునే ఒప్పందంతో నకిలీ పాస్ పుస్తకాల ద్వారా కురవి మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఒకరికి,డోర్నకల్ యూనియన్ బ్యాంకు లో ఆరుగురికి, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకులో ఒకరికి, మహబూబాబాద్ కెనరా బ్యాంకులో ముగ్గురికి ఇలా లోన్ లు గా రూ.16,90,000/- విలువ గల లోన్ లు ఇప్పించారు.సదరు నిందితులు మరల కురవి యూనియన్ బ్యాంక్ లో మరికొంతమందికి అక్రమపద్దతిలో లోన్ లు ఇప్పించాలనే ఆలోచనతో కురవి మండల కేంద్రానికి కి వచ్చారు. మరికొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి,



వీటికి నకిలీ 1బి, ఈసి లు తయారు చేసే పనిలో ఉండగా పోలీసులు వీరిని పెట్టుకున్నారని డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.వీరిని అరెస్ట్ చేయకపోతే సుమారు ఒక కోటి రూపాయల వరకు బ్యాంక్ వాళ్ళు రుణాలు ఇచ్చేవాళ్ళని డిఎస్పీ తిరుపతిరావు అన్నారు.ఈ.ముఠాకు చెందిన మరికొంత మంది పరారీలో లో వున్నారని, ఈ రకంగా ఏ ఏ బ్యాంక్ ల నుండి ఎవరెవరు ఎంతెంత రుణాలు తీసుకున్నారో విచారణ జరుపుతామన్నారు.ఎవరినీ ఉపేక్షించేది లేదని, ఇంకా ఈ అక్రమ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉందో కూడా తేలుస్తామని, ఎవరెవరు ఇలా లోన్ తీసుకున్నారో వారిని కూడా అరెస్ట్ చేస్తామని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.వారి ముగ్గురి వద్దనుంచి 23 నకిలీ పాస్ పుస్తకాలు, ఒక లాప్ టాప్, ఒక కంప్యూటర్, రెండు ప్రింటర్ లు, మూడు సెల్ ఫోన్ లు సీజ్ చేసినట్లు డిఎస్పీ తిరుపతిరావు.తెలిపారు.ఇదిలా ఉండగా కురవి యూనియన్ బ్యాంక్ లో ఒక కేసే వెలుగుచూసిందని, తీగలాగితే పదుల సంఖ్యలో నకిలీలలు, లక్షలాది రూపాయల అక్రమలోన్ ల పంపిణీ బయటపడుతుందని పులువురు గుసగుసలాడుతున్నారు. ఈ.. వ్యవహారంలో బ్యాంక్ లకు చెందిన సిబ్బంది సహకారం కూడా ఉండి ఉంటుందని ప్రజలు అంటున్నారు.ఈ ముగ్గురితో వదిలేయకుండా అక్రమార్కుల గుట్టు పూర్తిగా రట్టు చేయాలని పోలీస్ శాఖను ప్రజలు కోరుతున్నారు.ఈ.విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్‌లు పాల్గొన్నారు.

# మైనార్టీ పాఠశాలలో జాతీయ క్రీడా సంబరాలు

**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా,స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి అధ్వర్యంలో హాకీ విజార్డ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి( ఆగస్టు 29) జాతీయ క్రీడా దినోత్సవం ను మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మహబూబాబాద్ లో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పి ఈ టి నసీరుద్దీన్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీ జట్టుకు 1928 నుండి 1936 వరకు ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు అందించారని,భారత హాకీ క్రీడలో 400 గోల్స్ సాధించి చిన గొప్ప లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ 1936 బెర్లిన్ ఒలింపిక్స్ లో భారత్, జర్మనీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 8 -0 గోల్స్ తేడా తో జర్మనీ నీ ఓడించారు,ఆ ఓటమిని జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ జీర్ణించుకోలేక ,మేజర్ ధ్యాన్ చంద్ ను తమ జర్మనీ ఆర్మీలో చేరమని ఆహ్వానిస్తే దానిని సున్నితంగా తిరస్కరించిన గొప్ప దేశభక్తి గల క్రీడాకారుడ ని కొనియాడారు,భారత ప్రభుత్వం ఆయనను పద్మ భూషణ్ అవార్డ్ తో గౌరవించిందని అన్నారు, ఈయన గౌరవార్ధం భారత క్రీడారంగం లో ఇచ్చే అత్యున్నత పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ అవార్డ్ అన్నారు.2 శాతం స్పోర్ట్స్ కోటా ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని విద్యా ఉద్యోగాలు సాధించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ మహబూబాబాద్ కోచ్ లు కుమారస్వామి,రాంబాబు, సమనుల్లా,వీరన్న,స్కూల్ కోఆర్డినేటర్ నరేష్,వార్డెన్ ఇస్మాయిల్,స్టాఫ్,స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**● 9 రోజుల్లోనే 9వేల కోట్ల పైగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన గత కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే.. ● ఆపదలో అన్న నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్.. ● కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. ● పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని... మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్.**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 29:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ పట్టణం, గూడూరు మండలం,ఇనుగుర్తి మండలాల పరిధిలోని 67మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 67లక్షల 7వేల 772 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 27 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు 7లక్షల 20వేల 220 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయనికి మించి ఖర్చులు ఉన్నా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలు పండించే రైతులకుక్వింటాకు 500 బోనస్, ఇటీవల ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధు లు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు

# కన్నతల్లి లాంటి గ్రామానికి సేవ చేయడం చాలా గొప్ప వరం

**సొంత నిధులతో రోడ్లకు మరమ్మత్తులు చేయించిన అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి**

**సింగిల్ విండో వైస్ చైర్మన్ రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 29:** సిరిపురంనుండి వెలిమినేడు పోయే దారిలో గుంతల మయంగా మారిన రోడ్డుమీద ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి పెద్దగుట్ట బిటి రోడ్డు వరకు రామన్నపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆర్థిక సహకారంతో రైతులు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మొరం పోయించడం జరిగింది మొరం పోయించినందుకు గ్రామ రైతులు ప్రజలు అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# పదవి విరమణ చేసిన నెక్కొండ మండల విద్యా అధికారి వీర రత్నమాలని

**● శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్.**

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలం పాటు నెక్కొండ మండలం విద్యా రంగంలో అపారమైన సేవలు అందించి, అనేక తరాలను సకారాత్మక దిశగా నడిపించిన మా మండల విద్యా అధికారి వీర రత్నమాల పదవీ విరమణ చేసిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు న్నాను. మీ సేవలు సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయి.సమాజ నిర్మాణంలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, అహర్నిశలు శ్రమించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. మీ కృషి, నిబద్ధత ఎప్పటికీ మరువలేనివి.తన ఉద్యోగ జీవితమంతా విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేసారని కొనియాడారు.మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడపాలని ఆ భగవంతుడుని కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ లావుడ్య తిరుమల్ చౌహాన్ ,మాదాటి శ్రీనివాస్, బోడ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చందేపల్లిలో గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద కార్యక్రమం


**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఏకదంతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద కుంకుమ అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సుదగాని వీరాస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి భార్య పుష్ప, కుమారుడు సుదగాని నవీన్ - స్నేహ, ఏకదంతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద బద్ధం చంద్రారెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య శ్రీలత వారి కుమారులు బద్ధం సాయిప్రసాద్ రెడ్డి - ప్రణీత, వినీల్ రెడ్డిలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమన్ని నిర్వహించారు. గణపతి మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు తప్పకుండా నాణ్యమైన భోజనం అందించాలి

**- రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు**






**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 29:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ను రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఆకస్మికంగా పర్యటన చేసి మధ్యాహ్న భోజనం పరిశీలించినారు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయునికి విద్యార్థులకు తప్పకుండా నాణ్యమైన భోజనం అందించాలని సూచన చేసినారు మెనూ ప్రకారం తప్పకుండా భోజనం అందించాలని వంట పని చేసే వర్కర్స్ కి సమాచారం అందించినారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏసీబీ అధికారుల దాడులు













**● అవినీతిమయమైన రామన్నపేట ఎస్సీ బాలికల వసతిగృహం ● ఎంతటి వారినైనా వదిలిపెట్టి సమస్య లేదు ● నల్గొండ ఎసిబి అధికారి జగదీష్ చంద్ర**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 29:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న బాలికల ప్రభుత్వ వసతి గృహంలో పూర్తి సమాచారం మేరకు ఏసీబీ డీఎస్పీ అధికారి జగదీష్ చంద్ర వివిధ శాఖల అధికారుల సమక్షంలో ఉదయం ఐదు గంటల నుంచి ఏసీబీ అధికారులు వారి యొక్క సోదాలను సాయంత్రం వరకు కొనసాగించినారు వార్డెన్ రాజోలి బాయ్ ఏసీబీ అధికారి ఇచ్చిన సమాచారం మేరకు 24 గంటలు డ్యూటీలో ఉండాల్సిన వార్డెన్ హాస్టల్లో లేకపోవడం వలన ఆమెకు సమాచారం ఇచ్చిన పిదప తాను మోత్కూర్ లో ఉన్న హాస్టల్లో డ్యూటీలో ఉన్న అని చెప్పింది ఏసీబీ అధికారులు వార్డెన్ వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో బాలికల వసతి గృహమును తమ ఆధీనంలోకి తీసుకొని ప్రతి రికార్డును కూలంకషంగా పరిశీలించి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పథకాన్ని విద్యార్థులకు సద్వినియోగంగా చేస్తుందా లేదా అని పరిశీలించి వారు చెప్పిన వివరాల ప్రకారం మొదటగా 9 మంది విద్యార్థులు మాత్రమే ప్రస్తుతం విద్యార్థులు ఉన్నారు వారికి కావలసిన మార్నింగ్ టిఫిన్ పరిశీలించగా ఇనుప పాత్రలో బోండాలు చేయడం జరుగుతున్నది ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆ ఇనుప పాత్రను పరిశీలించి దానివలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తీవ్రస్థాయిలో వచ్చే అవకాశం ఉందని ధ్రువీకరించినారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో వార్డెన్ పూర్తిస్థాయిలో విఫలం అయినది ప్రతిరోజు సుమారుగా తొమ్మిది నుంచి 38 మంది విద్యార్థులు ఉన్నారని కానీ రికార్డులు 60 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం ఉంది అని విద్యార్థులకు కావలసిన పాలు కేవలం అర్ధ లీటర్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అని వారికి కావలసిన వివిధ రకాల పప్పులు వంట సామాగ్రి నాణ్యత లోపించడం వలన విద్యార్థులకు ఎక్కువ మొత్తంలో పెట్టినట్లు అక్రమ బిల్లులు పెట్టుకోవడం జరిగినది విద్యార్థులకు ప్రతివారం ఒక జనరల్ ఫిజీషియన్ వచ్చి వారి యొక్క ఆరోగ్య వివరాలు తెలుసుకోవాల్సి ఉంటుంది కానీ రికార్డుల్లో మాత్రం ప్రతి వారం డాక్టర్ వచ్చినట్లుగా రికార్డుల్లో చూపిస్తూ ఉన్నారువిద్యార్థులకు స్టడీ చేర్స్ గాని ప్రభుత్వం ఇచ్చిన దుస్తులు గాని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందించకుండా అవి పక్కదారి మళ్లీనట్లు తెలుస్తున్నది విద్యార్థులకు బాత్రూములు పూర్తిస్థాయిలో లేకపోవడం వలన పూర్తి స్థాయిలో క్లీనింగ్ లేకపోవడం వలన విద్యార్థులకు వివిధ రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నది అని హెల్త్ ఆఫీసర్ చెప్పడం జరిగినది. తమ పై అధికారి అయిన ఐజి ద్వారా ప్రభుత్వానికి ఒక నివేదిక పంపించి తప్పకుండా వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపినారు**హాస్టల్ పేరెంట్: నోముల శంకర్ వివరణ..** గతంలో వార్డెన్ లక్ష రూపాయల విలువైన కంప్యూటర్లు ప్రింటర్లు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అక్రమ మార్గంలో తరలిస్తూ ఉండగా పక్కనే ఉన్న ఓ కళాశాల సీసీ కెమెరాలు రికార్డుల్లో నమోదు కాగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాడు ధర్నా చేయడం జరిగినది అక్రమంగా తరలించిన సీసీ కెమెరాలు పోరాటం చేసిన విద్యార్థుల పుణ్యమా అని హాస్టల్ రావడం జరిగినది నాడు అక్షరం పత్రికా ద్వారా ప్రజల్లో అధికారులు అమ్మో ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థుల పాలిట శాపంగా మారినాయి అక్రమ మార్గంలో తరలిస్తున్న కంప్యూటర్లపై నిఘా ఎక్కడ వాడెన్ పై చర్యలు ఎక్కడ వరుసగా కథనాలు రాయడం ద్వారా


1. Sri Nimmala Shiva Shanker Reddy S/o Bhaskar Reddy, Aged 40 Years, Occ: Food Safety Officer, Nalgonda District R/o Flat No.102, 1st Floor, Shivasai Enclave, Mushampally Road, Nalgonda N/o Gudipally (V & M), Nalgonda District.
2. Sri Vallapu Srinivasulu S/o Kotaiah, Aged 44 Years Occ: District Legal Metrology Officer, Nalgonda R/o H.No.7-9-38, Sriram Nagar Colony, Panagal Road, Nalgonda.

విద్యార్థులకు న్యాయం జరిగినది. ఏది ఏమైనా ఒక వార్డెన్ తన పరిమితులు దాటి ప్రభుత్వం ఇస్తున్న జీతం సరిపోక విద్యార్థులకు శాపంగా మారి హాస్టల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగస్తులతో చేతులు కలిపి వారిని కూడా అవినీతిలో భాగస్వామి చేయించినది ఎన్నటికైనా తప్పు చేసిన వారు సమాజం ముందు తలదించక తప్పదు చట్టం ముందు ఎంత పెద్ద అధికారి అయిన ఎంత పెద్ద ప్రజాప్రతినిధి అయిన తప్పు చేస్తే శిక్షను అనుభవించాల్సిందే రామన్నపేట ప్రభుత్వ బాలికల వసతి గృహం అధికారి అయిన రాజోలి భాయ్ కి ప్రభుత్వం తప్పకుండా సరైన పనిష్మెంట్ ఇవ్వాలని తల్లిదండ్రులు నాడే వివిధ శాఖల అధికారులను కోరినారు

## గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:** రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పెద్ద చెరువును సందర్శించి గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిమర్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు ఆక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించిన సిఐ హనుమంత్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు(ఎం)సిఐ హనుమంత్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం రోజు సాయంత్రం వినాయక మండపం తిమ్మాపూరం ఎక్స్ రోడ్డుకు సమీపంలో రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ సూచనల మేరకు ఆత్మకూరు(ఎం)సిఐ హనుమంత్ సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్,డయల్ 100, మూఢనమ్మకాలపై ప్రజలకు, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనుమంత్ మట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల




నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలన్నారు. అలాగే సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని వీటికి దూరంగా వుండాలన్నారు. బాల్య వివాహాలు నేరమని తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ద్వీచక్ర వాహనదారుడు హెల్మెంట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రయివేట్ థర్డ్ పార్టీ లోన్ యాప్ లలో లోన్ తీసుకొని ఇబ్బందులకు గురికావద్దని సూచించారు,మెయిన్ రోడ్డుపై ఉన్న దుకాణదారులు సెంట్రల్ లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి , వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు నివారించేందుకు పోలీసువారికి సహాయపడాలి.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద బాలిక ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 29:** తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి నాయుడు జన్మదినం తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటాం అందులో భాగంగా ఈరోజు వివేకానంద బాలిక ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. డైరెక్టర్ రవి ప్రకాష్ ప్రిన్సిపాల్ సీతా లక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాష మన మాతృభాష కావున మనం మాతృభాషను కాపాడుకోవాల్సినటు వంటి అవసరం మనందరిపై ఉంది కావున తెలుగు భాషను మాట్లాడదాం కాపాడుదాం భవిష్యత్ తరాలకు మన భాష గొప్పదనం తెలియజేద్దామని కవి రచయిత హర్మల్ రవి ప్రకాష్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్సీ మల్లన్న ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 29:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన కవి,రచయిత పాపని నాగరాజుకి వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అందజేశారు. ఈ సహాయాన్ని తెలంగాణ బీసీ పొలిటికల్ జె.ఏ.సి తరఫున అందజేశారు. బాధితుడిని పరామర్శించిన మల్లన్న,ధైర్యం చెబుతూ భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ,బిసి పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్తలు వట్టె జానయ్య, యాదయ్య , బందారపు నర్సయ్య గౌడ్, ఎలబోయన ఓదేలు యాదవ్,బిసి జె.ఏ.సి నాయకులు లింగాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు




**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి**

**ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 29:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు.ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు



లర్పించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం 2036 ఒలింపిక్స్ కి ప్రాతినిధ్యం వహించాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలని తెలిపారు. ఏకశిలా పాఠశాల నుంచి విద్యార్థులు ఒలంపిక్స్ లో పాల్గొనేలా తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ యం.డి బాబా షీల్డ్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యం.డి బాబా, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జలదిగ్బంధంలోనే దుర్గామాత....

**● వరదల నుండి కోలుకుంటున్నా పాపన్న పేట మండలం...**

**తొలి అక్షరం/పాపన్నపేట, ఆగస్టు 29:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ ముందు నుండి మంజీరా నది పరవాళ్ళు తొక్కుతూనే ఉంది. గత రెండు వారాల నుండి మంజీరా ఉధృతి మూలంగా దుర్గామాత ఆలయం మూసి ఉంది, దీంతో అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే, అయితే గత రెండు మూడు రోజులుగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం మూలంగా మంజీరా ఉధృతి మరింత పెరిగింది ,దీంతో మంజీరా నది పరవళ్ళు దుర్గామాత ఆలయానికి సంబంధించిన రేకులను తాకుతూ నిజాంసాగర్ వైపు పరుగులు పెడుతున్నాయి, ఘనపూర్ ఆనకట్ట సైతం పెద్ద ఎత్తున పొంగిపొర్లుతుంది, ఇదిలా ఉండగా ఇటీవల మంజీరా ఉధృతి మూలంగా ఎల్లాపూర్ బ్రిడ్జి సైతం పొంగి పొర్లడంతో మెదక్, బొడ్మెట్పల్లి రహదారి పై వాహనాల రాకపోకలు నిలిచి పోయిన సంగతి తెలిసిందే, కాగా వరద ఉధృతి తగ్గడం మూలంగా మళ్లీ యధావిధిగా రాకపోగలు కొనసాగుతున్నాయి, దీనికి తోడు ఉమ్మడి అరికెల




గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ తండాలకు రోడ్డు సౌకర్యం కూడా తెగిపోగా శుక్రవారం సంబంధిత అధికారులు తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు . నిజాంసాగర్ బ్యాక్ వాటర్ మూలంగా పాపన్నపేట మిన్పూర్ మధ్యల గల బారా ఖానల వద్ద ఉదయం పూట కొద్దిసేపు పోలీసులు రోడ్డు ను మూసివేసినప్పటికీ నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో ఈ రోడ్డుపై రాకపోకలను పునరుద్ధరించారు. ఇదిలా ఉండగా వర్షాల మూలంగా మండలంలో పెద్ద ఎత్తున పంట నష్టం తో పాటు నివాస గృహాలు కూలిపోయిన సంగతి తెలిసిందే..